www.prajasakti.com
ప్రజాశక్తి
శుక్రవారం 10 నవంబర్ 2023
5
అన్నమయ్య

అంకాలమ్మకు బంగారు తాళిబొట్టు వితరణ

ప్రజాశక్తి-పీలేరు

మంగళ సూత్రాన్ని అందజేస్తున్న దాతలు

ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణంలోని శ్రీశ్రీశ్రీ రౌద్రాల అంకాలమ్మకు ఓ దాత బంగారు తాళిబొట్టు వితరణ చేసినట్లు ఆలయ చైర్మన్ మాదారం భాస్కర్‌రెడ్డి తెలిపారు. గురువారం స్థానిక స్వర్ణ ఏజెన్సీస్ యజమాని నరసింహులు శెట్టి కుటుంబ సభ్యులు ఆలయానికి వచ్చి సుమారు ఒకటిన్నర గ్రామం బంగారంతో తయారుచేసిన మంగళసూత్రాన్ని ఆలయ చైర్మన్‌కు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దాతలు ముందుకొచ్చి అమ్మవారి అలంకరణకు అవసరమైన ఆభరణాలను వితరణ చేయడం సంతోషించదగ్గ విషయమని పేర్కొన్నారు. దాతలకు అమ్మవారి తీర్థ ప్రసాదాలను అందజేశారు. కార్యక్రమంలో ఆలయ పూజారి ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

పులివెందుల అభివృద్ధి దేశానికే ఆదర్శం

- ముఖ్యమంత్రి వైఎస్.జగన్ మోహన్‌రెడ్డి
- రూ.64.54 కోట్ల పనులకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు

పులివెందులలో శిల్పారామాన్ని ప్రారంభిస్తున్న సిఎం జగన్

ప్రజాశక్తి-పులివెందుల టౌన్/రూరల్/రాయచోటి/కడప/వేంపల్లె

అభివృద్ధికి నిలువెత్తు నిదర్శనంగా తీర్చిదిద్దిన పులివెందుల పట్టణాన్ని దేశానికే ఆదర్శనీయమని ముఖ్యమంత్రి వైఎస్.జగన్ మోహన్‌రెడ్డి అన్నారు. రెండు రోజుల జిల్లా పర్యటనలో భాగంగా గురువారం రాయచోటి, పులివెందుల, ఇడుపులపాయలలో పలు కార్యక్రమాలల్లో పాల్గొనే నిమిత్తం గన్నవరం విమానాశ్రయం నుంచి ప్రత్యేక విమానంలో సిఎం జగన్ కడప విమానాశ్రయానికి చేరుకున్నారు. మొదటి రోజు పులివెందుల మున్సిపాలిటీ పరిధిలో రూ.64.54 కోట్లతో పలు అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు, శంఖుసాపనలు చేశారు. అంతకు ముందు అన్నమయ్య జిల్లా రాయచోటిలో శాసన మండలి డిప్యూటీ చైర్‌పర్సన్ జకియా ఖానం, మాజీ ఎంపిపి గౌస్ మహ్మద్ రఫీ కుటుంబాల వివాహ కార్యక్రమానికి హాజరయ్యారు. అక్కడి నుంచి హెలికాప్టర్ ద్వారా మధ్యాహ్నం 1.30 గంటలకు పులివెందులకు చేరుకున్నారు. భాకరాపురం వద్ద రూ.4.54 కోట్ల వ్యయంతో నూతనంగా నిర్మించిన శ్రీకృష్ణ దేవాలయాన్ని ప్రారంభించారు. ఎపి కార్ల్‌లో రూ.9.96 కోట్లతో నిర్మించిన అగ్రికల్చర్ అండ్ హార్టికల్చర్ కాలేజీ, రూ.11 కోట్లతో నిర్మించిన స్టేట్ ఆఫ్ ఆర్ట్ సెంట్రల్ టెస్టింగ్ లాబొరేటరీ, రూ.14.04 కోట్లతో నిర్మించిన శిల్పారామంను ప్రారంభించారు. 60 కోట్లతో నిర్మించనున్న శ్రీ స్వామి నారాయణ గురుకుల పాఠశాలకు ముఖ్యమంత్రి శంఖుస్థాపన చేశారు. అనంతరం ఆదిత్య బిర్లా యూనిట్‌ను సందర్శించారు. కడప, అన్నమయ్య జిల్లాల కార్యక్రమాల్లో ఆయా జిల్లాల ఇన్‌ఛార్జి మంత్రులు ఆదిమూలపు సురేష్, కాకాని గోవర్ధన్‌రెడ్డి, ఉప ముఖ్యమంత్రి అంజాద్‌బాషా, కడప, రాజంపేట ఎంపీలు వైఎస్.అవినాష్‌రెడ్డి, పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డి, ఎమ్మెల్సీలు రామచంద్రారెడ్డి, సి.రామచంద్రయ్య, పి.రామసుబ్బారెడ్డి, ఎమ్మెల్యేలు రవీంద్రనాథ్‌రెడ్డి, రఘురామిరెడ్డి, రాచమల్లు శివప్రసాద్‌రెడ్డి, దాసరి సుధ, శ్రీకాంత్‌రెడ్డి, కొరముట్ల శ్రీనివాసులు, ధారకనాథరెడ్డి, చింతల రామచంద్రారెడ్డి, నవాజ్‌బాషా, చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి, జిల్లా పరిషత్ చైర్మన్ ఆకేపాటి అమర్‌నాథ్‌రెడ్డి, డిఐజి సెంతిల్ కుమార్, కలెక్టర్లు విజయ్‌రామరాజు, గిరీష, ఎస్‌పిలు సిద్దార్థ్ కౌశల్, కృష్ణారావు, జెసిలు గణేష్ కుమార్, ఫర్మాన్ అహ్మద్‌ఖాన్, పాడా ఒఎస్‌డి కృష్ణమోహన్‌రెడ్డి, ఆర్‌డిఒ మధుసూదన్, పులివెందుల పురపాలిక చైర్మన్, వైస్ ఛైర్మన్‌లు వరప్రసాద్, వైఎస్ మనోహర్‌రెడ్డి పాల్గొన్నారు. పులివెందులలో పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్న అనంతరం సాయంత్రం 5.50 గంటలకు ఇడుపులపాయ ఎస్టేట్‌లో ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి బస చేశారు. ముఖ్యమంత్రి వైఎస్.జగన్మోహన్‌రెడ్డి సొంత నియోజకవర్గమైన పులివెందులకు రావా లంటే భారీగా బారికేడు, పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు. అడుగడుగునా ఆంక్షలు విధించారు.

సిఎంకు పెద్దరంగాపురం గ్రామస్తుల వినతి

పులివెందుల ప్రాంత అభివృద్ధి కోసం 2009లో భూములు ఇచ్చిన వారికి ఉద్యోగాలు ఇస్తామని హామీ ఇవ్వడంతో కోట్లు విలువ చేసే సుమారు ఎపి కార్ల్‌కు 650 ఎకరాలను ఇచ్చామని, ఉద్యోగాలు ఇవ్వాలని పెద్దరంగాపురం గ్రామ ప్రజలు సిఎం జగన్‌కు వినతిపత్రం సమర్పించారు. నాటి హామీని అధికార యంత్రాంగం, ప్రజాప్రతి ప్రతినిధులు గాలికి వదిలేసారని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే భూములు ఇచ్చిన వారికి ప్రతి ఒక్కరికి ఉద్యోగం ఇవ్వాలని కోరారు. సిఎం వెంటనే కలెక్టర్‌కు సమస్యను పరిష్కరించాలని సూచించారు.

ఇష్టారాజ్యంగా స్టాఫ్ నర్సుల పోస్టింగ్స్!

ఉద్యోగుల దరఖాస్తుల స్వీకరణపై అభ్యంతరాలు

కలెక్టర్‌ను కలిసే యోచనలో దరఖాస్తుదారులు

నేడు 94 పోస్టులకు కౌన్సెలింగ్

ప్రజాశక్తి - కడప ప్రతినిధి

జిల్లాలో స్టాఫ్‌నర్స్ కౌన్సెలింగ్ ఇష్టారాజ్యంగా నడుస్తోంది. ప్రభుత్వం సెప్టెంబర్ చివరి వారంలో 94 పోస్టులను భర్తీ చేయాలని నోటిఫికేషన్ జారీ చేసింది. ఆర్‌డి కార్యాలయ అధికారులు 8,966 దరఖాస్తులు స్వీకరించారు. గతంలో ఫేక్ సర్టిఫికెట్ల బాగోతం వెలుగులోకి వచ్చిన నేపథ్య ంలో జాగ్రత్తగా దరఖాస్తులను పరిశీలించాల్సి ఉంది. అనంతరం మెరిట్, సీనియా రిటీల ఆధారంగా జాబితాను వెల్లడించాల్సి ఉంది. డిఎంహెచ్ఒ కార్యాలయంలో కౌన్సిలింగ్ ఏర్పాట్లు చేశారు. ఆర్‌డి కార్యాలయ అధికారులు 2022లో నోటిఫికేషన్ నెంబర్-5లో ఎంపికైన వారి పేర్లను తాజా కౌన్సెలింగుకు ఎంపిక చేయకూడదనే నిబంధనను యథేచ్ఛగా ఉల్లంఘిస్తుండడం చర్చనీయాంశంగా మారింది. 2022 నోటిఫికేషన్ ఖాళీల కౌన్సెల్సింగ్ పలు దఫాలుగా నడిచింది. 2023 జనవరి 17, 18వ తేదీల్లో 291 స్టాఫ్‌నర్స్ పోస్టులకు, అనంతర మాసా ల్లో మరో 331 స్టాఫ్‌నర్స్ పోస్టులకు కౌన్సెలింగ్ నిర్వహించిన సంగతి తెలిసిందే. సదరు కౌన్సెలిగుల్లో ఎంపికై ఉద్యోగాలు చేస్తున్న సుమారు 25 మంది పేర్లు తాజా కౌన్సెలింగ్ జాబితాలో ఉంచినట్లు తెలిసింది. 2022 నోటిఫికేషన్ల నెంబర్-5లో ఎంపికై ఉద్యోగాలు చేస్తున్న స్టాఫ్‌నర్స్‌ల పేర్లు, ఇతర వివరాలు రీజినల్ డైరెక్టర్ కార్యా లయంలో ఉన్నప్పటికీ వారి పేర్లను సెలెక్టెడ్ జాబితాలో చేర్చడంలో మతల బేమిటో తెలియడం లేదనే వాదన వినిపిస్తోంది. ఇటీవలే విధుల్లో చేరిన రీజినల్ డైరెక్టర్‌కు తెలియ దనుకోవడంలో అర్థం ఉంది. రీజినల్ డైరెక్టర్ కార్యాలయం అధికారులకు తెలియ దనుకో లేమనే వాదన వినిపిస్తోంది. దీనిపై పలువురు దరఖాస్తుదారులు ప్రశ్నిస్తే 2022 నోటిఫికేషన్‌లో ఎంపికై ఉద్యోగాలు చేస్తున్న వారి పేర్లను తొలగిస్తామని హామీ నిచ్చినట్లు తెలిసింది.. ఆచరణలో ఉద్యోగాలు చేస్తున్న వారి పేర్లను తొలగి ంచక పోవడంతో దరఖాస్తుదారుల్లో అయోమయం నెలకొంది. దీనిపై దరఖా స్తుదా రులు కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లాలనే ఆలోచనలో ఉన్నట్లు తెలిసింది. కౌన్సెలి ంగ్‌కు 10 రోజుల ముంగిట వేకెన్సీ, కౌన్సెలింగ్‌కు ఎంపికైన జాబితాలను నోటీస్ బోర్డు లో డిస్‌ప్లే చేయాల్సి ఉంది. దీనిపై రీజినల్ డైరెక్టర్, డిడిలను సంప్ర దించగా కౌన్సెలింగ్ రోజే కౌన్సెలింగ్ దగ్గర డిస్‌ప్లే చేస్తామని పేర్కొనడం గమనార్హం.

బిజెపి మళ్లీ అధికారంలోకొస్తే దేశం సర్వనాశనం

- కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మహిళా అధ్యక్షులు తాంతియా కుమారి

ప్రజాశక్తి - రాయచోటి

తాంతియా కుమారిని సన్మానిస్తున్న కాంగ్రెస్ నాయకులు

బిజెపి వైసిపి పాలనలో ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడిందని, చీకటి పాలన సాగుతుందని వ్యక్తి స్వేచ్ఛ నశించిపోయిందని, మళ్లీ అధికారంలోకి వస్తే దేశం సర్వ నాశనమవుతుందని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మహిళా అధ్యక్షులు తాంతీయా కుమారి అన్నారు. రాష్ట్రంలో, దేశంలో ఎక్కడ చూసినా ఎస్‌సి, ఎస్‌టి, బిసి, మైనార్టీ మహిళలపై నేరాలు, ఘోరాలు, అత్యాచారాలు, క్రైమ్ శాతం పూర్తిగా పెరిగిపోయిందని చెప్పారు. మహిళలకు రక్షణ కరువైందని ఆమె అన్నారు. గతంలో కాంగ్రెస్ పాలనలో ఎన్నడూ ఇలా జరగలేదని చెప్పారు. గురువారం అన్నమయ్య డిసిసి అధ్యక్షుడు షేక్ అల్లాబకాష్ ఆధ్వర్యంలో మదనపల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జి రెడ్డి సాహెబ్ అధ్యక్షత వహించిన మహిళా కాంగ్రెస్ సమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన సందర్భంగా ఆమె మాట్లాడుతూ అటు కేంద్రంలో ఇటు రాష్ట్రంలో అన్ని వ్యవస్థలు నిర్వీర్యం అయిపోయాయని పేర్కొన్నారు. మౌలిక వసతులు కరువయ్యాయని అన్నారు .కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల వైఫల్యాలను ప్రజల్లో మహిళా కాంగ్రెస్ ఎండ కడుతుందని ఆమె అన్నారు. ప్రాంతీయ పార్టీలు రాష్ట్రంలో ప్రవేశించడంతో రాజకీయానికి గౌరవ మర్యాదలు తగ్గిపోయాయన్నారు. బిజెపి పాలనలో రాజకీయాలు దిగజారి పోయాయని ఆమె తెలిపారు. రాష్ట్ర మహిళలందరూ పాటు ప్రతి ఒక్కరూ రాహుల్ గాంధీని దేశ ప్రధాని చేసుకుని దేశాన్ని కాపాడుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని పేర్కొన్నారు. డిసిసి అధ్యక్షుడు షేక్ అల్లా బకాష్ మాట్లాడుతూ ఎన్‌డిఎ ప్రభుత్వం తొమ్మిదిన్నర సంవత్సరాలుగా దేశాన్ని పూర్తిగా ప్రయివేటీకరించి దేశ సంపద మొత్తాన్ని కేంద్రంలోని బిజెపి పాలనలో తమకు కావాల్సిన వ్యక్తులకు, కార్పొరేట్ శక్తులకు కట్టబెట్టిందని అన్నారు. మతం పేరిట ప్రజల వేరు చేస్తున్నారని ప్రలోభాలతో, నిర్బంధాలతో ప్రతిపక్షాలను బలహీనపరుస్తున్నారని ఆయన మండిపడ్డారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి లీల శ్రీనివాస్, రాష్ట్ర ఎస్‌సి సెల్ కన్వీనర్ శాంతయ్య, రాష్ట్ర మైనారిటీ ఉపాధ్యక్షుడు రఫీ, రైల్వేకోడూరు ఇన్‌ఛార్జి గోశాల దేవి, డిసిసి మైనారిటీ చైర్మన్ ఆడిటర్ మన్సూర్ అలీఖాన్, జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షులు చెన్నక్రిష్ణ, జిల్లా ఎస్‌సి సెల్ అధ్యక్షులు మంజునాథ, కడప జిల్లా కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు శ్యామల దేవి, మదనపల్లి మాజీ కౌన్సిలర్ మీనా కుమారి, రాయచోటి తాలూకా మహిళా అధ్యక్షురాలు వై.వి.రమణమ్మ, నాగలత, శిరీష, సులోచన, సువర్ణ, ఆదిలక్ష్మమ్మ,రిజ్వానా, మంజుల, కళావతి, రెడ్డి రాణి,రాణి, అమ్ములు, సంగీత రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పథకాల అమలులో లక్ష్యాలను పూర్తిచేయాలి : కలెక్టర్

సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ గిరీష

ప్రజాశక్తి - రాయచోటి

జిల్లాలో వివిధ ప్రభుత్వ శాఖల ద్వారా అమలవుతున్న పథకాల లక్ష్యాలను వేగవంతంగా పూర్తి చేయాలని కలెక్టర్ గిరీష పిఎస్ సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం విజయవాడ ఎపి సచివాలయంలోని సిఎ కాన్ఫరెన్స్ హాల్ నుంచి రెవెన్యూ, రీసర్వే, ఎంపిఎఫ్‌సి గోడౌన్లకు భూ కేటాయింపు, వ్యవసాయం, పశుసంవర్ధక, డెయిరీ డెవలప్మెంట్, హౌసింగ్, ఇంటి పట్టాలు, ఇళ్ల నిర్మాణం, పిఆర్అండ్ ఆర్‌డి ప్రాధాన్యత భవనాలు, ఉపాధి హామీ - వేజ్ జనరేషన్, స్వామిత్ర, తదితర అంశాలపై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డా.కెఎస్.జవహర్ రెడ్డి సమీక్ష నిర్వహించారు. రాయచోటి కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి కలెక్టరు గిరీష పి.ఎస్, జాయింట్ కలెక్టర్ ఫర్మన్ అహ్మద్ ఖాన్, డిఆర్ఓ సత్యనారాయణ పాల్గొన్నారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం అధికారులతో కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో రెండో దశలో చేపట్టిన రీ సర్వేను పారదర్శకంగా పూర్తి చేయాలన్నారు. గ్రామాలలో డ్రోన్ ఫ్లై, ఒఆర్ఐ, బౌండరీ కన్ఫర్మేషన్, గ్రౌండ్ వాల్యుయేషన్, సెక్షన్ 13 నోటిఫికేషన్, హద్దురాళ్లు పాతడం తదితరాలలో వారం వారమూ ప్రగతి సాధించాలన్నారు. ఎంపిఎఫ్‌సి గోడౌన్లకు భూ కేటాయింపు అంశాన్ని సమీక్షించారు. రవి సీజన్ సన్నద్ధతలో భాగంగా రైతులకు అవసరమైన విత్తనాలు ఎరువులు సిద్ధంగా ఉంచుకోవాలని వ్యవసాయ శాఖ అధికారులకు సూచించారు. పాడి పరిశ్రమ అభివృద్ధిలో భాగంగా మహిళా పాడి రైతులకు అవసరమైన రుణాలు అందించాలని, జగనన్న పాలవెల్లువ కార్యక్రమాలలో లక్ష్యసాధనకు కృషి చేయాలని సూచించారు. గృహ నిర్మాణంలో భాగంగా జగనన్న కాలనీలో మౌలిక వసతుల కల్పనకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని లక్ష్యం దిశగా త్వరితగతిన ఇళ్లను పూర్తి చేయించాలన్నారు. పంచాయతీరాజ్, ఉపాధి హామీ పథకాల అమలను సమీక్షించి తగు సూచనలు జారీ చేశారు. వీడియో కాన్ఫరెన్స్ లో వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే రమేష్‌కుమార్‌రెడ్డి

ప్రజలకు ఒరిగిందేమి లేదు : ఆర్ఆర్

ప్రజాశక్తి - రాయచోటి

ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి పర్యటనతో రాయచోటి నియోజకవర్గానికి, ప్రజలకు ఒరిగిందేమీ లేదని మాజీ ఎమ్మెల్యే ఆర్.రమేష్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం స్థానిక పార్టీ కార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ సుమారు 4 ఏళ్ల తర్వాత రాయచోటికి సిఎం వచ్చారని తెలిపారు. వివాహ కార్యక్రమానికి రావడం సంతోషకరం, కానీ ప్రభుత్వ సొమ్ముతో పర్యటన చేసి రాయచోటి అభివృద్ధి కార్యక్రమాలపై కనీసం సమీక్ష చేయలేదని విమర్శించారు. పరదాల చాటున సింఎ రాయచోటి పర్యటన చేయడం దారణమన్నారు.ంోడ్లు, డ్రెయినేజీ, వెలిగల్లు నుంచి నీటి సరఫరా వంటి సమస్యలున్నాయని పేర్కొన్నారు. ప్రజలను మభ్యపెట్టి బటన్ నొక్కి ప్రభుత్వం సంక్షేమం ఇస్తే ప్రజలు అభివృద్ధి చెందినట్లా, వేల కోట్ల రూపాయల ఇసుక దోపిడీ కొనసాగుతోందని తెలిపారు. రూ.3 వేల కోట్లు ఖర్చు చేశామని స్థానిక ఎమ్మెల్యే చెప్పడం విడ్డూరమన్నారు. దశాబ్దాలు గడిచినా రాయచోటికి ఇంకా రింగ్ రోడ్డు పనులు పూర్తి కాలేదని తెలిపారు. అ పనులు వైసిపి నాయకులే అడ్డుపడుతున్నారు అన్నారు. కొత్త జిల్లాలు అంతర్ధానం అవుతాయని వైసిపి వారే ప్రచారం చేయడం దుర్మార్గం అన్నారు. మానవ వనరుల దోపిడీకి వైసిపీ ప్రభుత్వం గేట్లు తెరిచింది అన్నారు. వైసిపి హయాంలో రాయచోటి రెవెన్యూ శాఖలో అవినీతి తారాస్థాయికి చేరిందని ఆరోపించారు. అనర్హులకు వందల ఎకరాల భూములకు పట్టాలు ఇస్తున్నారుని, టిడిపి ప్రభుత్వం ఏర్పడ్డ వెంటనే అనర్హుల భరతం పడతామన్నారు. కరువు మండలాలు కేటాయించడంలో ప్రభుత్వం ఘోరంగా విఫలం అయింది అన్నారు. రాబోయే రోజులలో వైసిపి ప్రభుత్వానికి ప్రజలు తగిన బుద్ధి చెబుతారన్నారు. కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు మురికినాటి వెంకటసుబ్బారెడ్డి, మాజీ జడ్‌పిటిసి నర్సారెడ్డి, సంబేపల్లి టిడిపి మండల అధ్యక్షులు రెడ్డయ్య యాదవ్, అలీఖాన్ పాల్గొన్నారు.

నేడు ప్రభుత్వ విప్ రాక

ప్రజాశక్తి-పుల్లంపేట

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా పివిజిపల్లె గ్రామ సచివాలయ పరిధిలోని కాపుపల్లి, హరిజనవాడ, గొల్లపల్లి, రామసముద్రం, దళితవాడ కొండంపల్లి గ్రామాలలో శుక్రవారం ప్రభుత్వ విప్ కొరముట్ల శ్రీనివాసులు, సీనియర్ నాయకులు కొల్లం గంగిరెడ్డిలు రానున్నట్లు ఎంపిడిఒ రఘురాం ఒక ప్రకటనలో తెలిపారు. కార్యక్రమానికి నియోజకవర్గంలోని వివిధ కార్పొరేషన్ల చైర్మన్లు, మార్కెట్ యార్డ్ కమిటీ చైర్మన్‌లు, ఎంపిపిలు, ఎంపిటిసిలు, జడ్‌పిటిసిలు, మండల కన్వీనర్లు, సర్పంచులు, గ్రామ సచివాలయ కన్వీనర్లు, గృహ సారథులు, నాయకులు పాల్గొని విజయవంతం చేయాలన్నారు.

బాధితులకు ఆర్థిక సాయం

ప్రజాశక్తి-రాయచోటి

చెక్కులు అందజేస్తున్న కలెక్టర్ గిరీష

ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి మానవత్వాన్ని చాటు కున్నారు. శాసనమండలి డిప్యూటీ చైర్‌పర్సన్ జాకియా ఖానం కుమారుడి వివాహ కార్యక్రమానికి వచ్చిన ఆయనను లక్కిరెడ్డిపల్లి మండలం కెఎస్‌ఆర్ పల్లికి చెందిన 10 నెలల పాప నాగజ్యోతి తలసీమియా వ్యాధితో బాధపడుతోందని ఆయన దృష్టికి తీసుకొచ్చారు. సిఎం వెంటనే స్పందించి వ్యాధి చికిత్సకు సిఎం రిలీఫ్ ఫండ్ ద్వారా తగిన ఆర్థిక, ఇతర సహాయాలను అందించాలని కలెక్టర్‌ను ఆదేశించారు. సంబేపల్లి మండలానికి చెందిన వెంకటేశ్వర్లు కుమారుడు రాంప్రసాద్ (1 సంవత్సరం రెండు నెలల వయసు) హైడ్రోసెఫాలస్ వ్యాధితో బాధపడుతోందని వ్యాధి చికిత్సకు తగిన ఆర్థిక స్తోమత తమ వద్ద లేదని సిఎంను సహాయం చేయాలని కోరితే సాయమందించాలని కలెక్టర్ ని ఆదేశించారు. కలికిరి మండలానికి చెందిన భాగ్యలక్ష్మి కుమారుడు శశాంక్ (6 ఏళ్ల వయసు) సెరబ్రల్ పాలసీ అనే వ్యాధితో బాధపడుతున్నట్లుగా ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువచ్చారు. సిఎం ఆదేశాల మేరకు కలెక్టర్ గిరీష వెంటనే పిల్లల కుటుంబాలకు ఒక్కొక్కరికి రూ.లక్ష చొప్పున అందించారు.

విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ చేస్తున్న తహశీల్దార్

విద్యార్థులకు విద్యా సామగ్రి పంపిణీ

ప్రజాశక్తి-పీలేరు

జర్నలిస్టులు విద్యార్థులకు అందిస్తున్న సాయం ప్రశంసనీయమైందని తహశీల్దారు ధనుంజయులు తెలిపారు. అన్నమయ్య జిల్లా పీలేరు ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా మిత్రులు తమ సొంత నిధులతో స్థానిక కోటపల్లి గిరిజన బాలికల గురుకుల పాఠశాలలోని 40 మంది 10వ తరగతి విద్యార్థినులకు విద్యా సామగ్రిని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు చక్కగా చదివి ఉన్నత ఫలితాలు సాధించాలని సూచించారు. విద్యార్థినులకు ప్యాడ్, స్కేల్, స్కెచ్ పెన్నులు, పెన్సిళ్లు, పెన్నులు, రబ్బర్లు వంటి ఏడు రకాల వస్తువులను అందజేశారు. ముందుగా జర్నలిస్టులకు ముఖ్యమంత్రి 3 సెంట్లు వంతున ఇంటి స్థలాలు కేటాయించనున్నట్లు చేసిన ప్రకటనను స్వాగతిస్తూ సిఎం జగన్మోహన్‌రెడ్డి చిత్రపటానికి మీడియా మిత్రులు పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో విద్యాలయం ప్రిన్సిపల్ అన్నపూర్ణ, ఉపాధ్యాయులు, ప్రెస్‌క్లబ్ గౌరవ అధ్యక్షులు ఖాదర్‌బాష, అధ్యక్షులు మల్లెల జాకీర్ హుస్సేన్, ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్ రాజు, సీనియర్ పాత్రికేయులు పఠాన్ జాకీర్, రామానుజులు, సురేంద్ర, సుబ్రమణ్యం, రవి కిషోర్, రవి, అల్తాఫ్, తిరుమల, ఆఫీస్, వెంకటేష్ పాల్గొన్నారు.

పీలేరు : సమావేశంలో మాట్లాడుతున్న న్యాయమూర్తి గాయత్రి

చట్టాలపై అవగాహన అవసరం

- జూనియర్ సివిల్ జడ్జి అంజని

ప్రజాశక్తి-రైల్వేకోడూరు

సమాజంలోని ప్రతి ఒక్కరికీ చట్టాలపై అవగాహన అవసరమని స్థానిక జూనియర్ సివిల్‌జడ్జి అంజని ప్రియదర్శిని అన్నారు. గురువారం జాతీయ న్యాయ సేవ దినోత్సవం సందర్భంగా మండల లీగల్ సర్వీసెస్ కమిటీ ఆధ్వర్యంలో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా జూనియర్ సివిల్ జడ్జి మాట్లాడుతూ సమాజంలోని బడుగు,బలహీన వర్గాలకు ఉచిత న్యాయ సేవలను అందించడానికి చట్టాలు న్యాయ సంబంధమైనటువంటి విషయాలపై అవగాహన కల్పించేందుకు, కేసులను సామరస్యంగా పరిష్కరించుకోవడానికి 1987లో లీగల్ సర్వీసెస్ అథారిటీస్ యాక్ట్‌ను తీసుకవచ్చారని తెలిపారు.1995 నవంబర్ 9న అమల్లోకి తీసుకురావడం వలన ప్రతి సంవత్సరం నవంబర్ 9న నేషనల్ లీగల్ సర్వీసెస్ డేను జరుపుకుంటున్నామన్నారు. ఆటో డ్రైవర్లు వాహనాలను నడిపేటప్పుడు ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా ట్రాఫిక్ నియమాలను పాటించాలని చెప్పారు. అలాగే 18 సంవత్సరాలు నిండిన తర్వాతనే ఒక వ్యక్తి డ్రైవింగ్ లైసెన్స్ తీసుకున్న తర్వాతే నడపాలన్నారు. ఆటోలో మోతాదుకు మించి ఒక ఆటోలో ఎక్కువ మందిని ఎక్కించుకోరాదని అలా ఎక్కించుకున్నట్లయితే ప్రమాదాలు ఎక్కువగా జరిగే అవకాశం ఉందన్నారు. ప్రతి ఒక్కరూ వారి కుటుంబం గురించి ఆలోచించి ఆటో నడిపేటప్పుడు జాగ్రత్త పాటించాలని చూసించారు. ఆటోలో చిన్న పిల్లలను స్కూల్ పిల్లలను తీసుకెళ్లేటప్పుడు జాగ్రత్తగా ఉండాలన్నారు. కార్యక్రమంలో సీనియర్ న్యాయవాదులు ఎస్ చెంచురామయ్య, మధుసూదన్ రావు, రమేష్ రెడ్డి పాల్గొన్నారు. **పీలేరు:** జాతీయ న్యాయ సేవా దినోత్సవం ప్రతి ఒక్కరూ జరుపుకోవాలని పీలేరు అదనపు జూనియర్ సివిల్ జడ్జి ఎన్ గాయత్రి తెలిపారు. స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జరిగిన జాతీయ న్యాయ సేవా దినోత్సవం కార్యక్రమానికి న్యాయమూర్తి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి మాట్లాడుతూ బడుగు, బలహీన వర్గాలకు, మహిళలు ప్రతి ఒక్కరికీ న్యాయ సేవలు చేరాలన్న ఉద్దేశంతోనే జాతీయ న్యాయ సేవా దినోత్సవం జరుపుకుంటు న్నామని అన్నారు. కార్యక్రమంలో న్యాయవాదులు తెనాలి రామ సుబ్ర హ్మణ్యం, పి.షౌకత్ అలీ, హెచ్ఎం నటరాజన్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. **రామాపురం :** విద్యార్థి దశ నుండే భారత రాజ్యాంగం కల్పించిన ప్రాథమిక హక్కులు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని లక్కిరెడ్డిపల్ మేజిస్ట్రేట్ లీగల్ సర్వీసెస్ కమిటీ చైర్మన్ ఫైజున్నిసా అన్నారు. మండలంలోని కస్తూర్బా పాఠ శాలలో గురువారం జాతీయ న్యాయ సేవా సంస్థ దినోత్సవం పురస్కరించుకొని సదస్సు ఏర్పాటు చేశారు. ఈ సంద ర్భంగా ఆమె మాట్లాడుతూ విద్య హక్కు చట్టం,1982 బాల్యవివాహాల చట్టం, విద్యార్థులు రాజ్యాంగం కల్పించిన హక్కుల గురించి విద్యార్థులు విద్యార్థి దశ నుంచి తెలుసుకోవాలని ఆమె సూచించారు. విద్యార్థులు ఇలాం టి న్యాయ విజ్ఞాన సదస్సులను ఉపయోగించుకొని చట్టాలపై చట్టాల పై అవగాహన పెంచు కోవాలన్నారు. సమావేశంలో లీగల్ అడ్వైజర్స్ సిద్దయ్య కృష్ణ, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రజా రక్షణభేరిని విజయవంతం చేయండి : సిపిఎం

కరపత్రాలు పంపిణీ చేస్తున్న సిపిఎం నాయకులు

ప్రజాశక్తి - లక్కిరెడ్డిపల్లి

ఈనెల 15న విజయవాడలో నిర్వహించబోయే ప్రజారక్షణ బేరి బహిరంగ సభను జయప్రదం చేయాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఎ. రామాంజులు పిలుపునిచ్చారు. గురువారం అయన సిపిఎం నాయకులతో కలిసి స్థానిక మూడు రోడ్ల సర్కిల్ ఆవరణలో ప్రజాభిక్షణభేరి ప్రచార పోస్టర్లను కరపత్రాలు పంపిణీ చేశారు. అనంతరం మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వానికి మద్దతిస్తూ వైసిపి, టిడిపి, జనసేనలు రాష్ట్రంలో ప్రజా వ్యతిరేక రాజకీయాలు చేస్తున్నాయని ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వం అమలుచేస్తున్న ప్రజా, దళిత, గిరిజన వ్యతిరేక రాజకీయాలను వైసిపి, టిడిపి, జనసేనలు బలపరుస్తున్నాయన్నారు. వాటిని ప్రజలకు వివరించడం సిపిఎం రాష్ట్ర వ్యాప్తంగా ప్రజారక్షణ బేరీ యాత్రను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగానే ఈ నెల 15న విజయవాడలో బహిరంగసభ జరగనున్నదన్నారు. దళితులు, గిరిజనుల హక్కులను హరించేలా పార్లమెంటులో చట్టాలు చేస్తున్న బిజెపికి సంపూర్ణంగా మద్దతు ఇస్తున్న వైసిపి, టిడిపి రాష్ట్రంలో మోసపూరిత రాజకీయాలు చేస్తున్నాయని విమర్శించారు. పార్లమెంటులో మద్దతిస్తూ రాష్ట్రంలో సాధికార యాత్రలు చేయడమేంటని ప్రశ్నించారు. వైసిపి సామాజిక సాధికార బస్సు యాత్రలో మంత్రుల ఉపన్యాసాలు వింటుంటే హాస్యాస్పదంగా ఉన్నాయన్నారు. ఒకవైపు సామాజిక న్యాయాన్ని సంహరిస్తూ మరోవైపు తామే కాపాడుతున్నామంటూ ఊరేగింపులు, సంబరాలు చేస్తూ సాధికారితను అపహాస్యం చేశారన్నారు. ఉపాధి హామీ పనులకు కోతలు విధించారని, బడ్జెట్‌లో నిధులు తగ్గించారని, దీనికి వైసిపి మద్దతు తెలిపిందని చెప్పారు. పనికి ఆహార పథకం మీద ఆధారపడేది ఎక్కువ మంది దళితులు, పేదలేనని వివరించారు. రాష్ట్రాల హక్కులను హరించే కేంద్రంలోని బిజెపి చర్యలను ఏమాత్రం ప్రతిఘటించకుండా, అడుగడుగునా రాజీ పడుతున్న వైసిపి సామాజిక సాధికారత గురించి మాట్లాడటం విడ్డూరంగా ఉందన్నారు. బిజెపిని ఓడించాలని దానికి మద్దతునిస్తున్న వైసిపి తెలుగుదేశం జనసేనలను నిలువరించాలని ప్రజారక్షణ భేరి సభను విజయవాడలో నిర్వహిస్తున్నామని, సభకు సిపిఎం అఖిలభారత ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి, పొలిట్ బ్యూరో సభ్యుడు బి.వి రాఘవులు హాజరు అవుతున్నారని తెలిపారు. ప్రజలు వేలాదిగా తరలివచ్చి జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమంలో సిపిఎం జి. భోగేశ్వరయ్య, శ్రీరాములు రెడ్డెప్పరెడ్డి, చంద్ర వెంకటరమణ, రామయ్య పాల్గొన్నారు.

పోస్టర్లను ఆవిష్కరిస్తున్న ఎంఆర్‌పిఎస్, ఎంఎస్‌పి నాయకులు

విశ్వరూప మహాసభ పోస్టర్లు ఆవిష్కరణ

ప్రజాశక్తి-బి.కొత్తకోట

ఎంఆర్‌పిఎస్, ఎంఎస్‌పి వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ నేతృత్వంలో ఎస్‌సి రిజర్వేషన్ల వర్గీకరణ చట్టబద్ధతకై నవంబర్ 11న హైదరాబాద్‌లో జరప తలపెట్టిన మాదిగ, మాదిగ ఉపకులాల విశ్వరూప మహాసభకు భారత దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ముఖ్యఅతిథిగా పాల్గొంటారన్నారు. ఈ నేపథ్యంలో గురువారం అన్నమయ్య జిల్లా,తంబళ్లపల్లి స్థానిక జ్యోతి చౌక్ వద్ద డాక్టర్ బి.ఆర్‌అంబేద్కర్ విగ్రహం దగ్గర మాదిగల విశ్వరూప మహాసభ గోడపత్రికలను వారు ఆవిష్కరించారు. దండోరా వేస్తూ వాల్ పోస్టర్లు అతికించు కుంటూ కరపత్రాలు ఇంటింటికి అందజేస్తూ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మహాజన సోషలిస్ట్ పార్టీ నియోజవర్గం ఇంఛార్జ్ దమ్ము చిన్నా మాదిగ మాట్లాడుతూ ఈ సభకు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ముఖ్యఅతిథిగా హాజరై ఎస్‌సి వర్గీకరణకు సానుకూలమైన ప్రకటన చేయనున్నారని తెలిపారు. నియోజకవర్గంలోని అన్ని గ్రామాలలో వాహనాలు ఏర్పాటు చేసుకొని మాదిగలు వేలాదిగా తరలిరావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఎంఎస్‌పి సీనియర్ నాయకులు, భవాని వెంకటేష్ మాదిగ, చౌడప్ప, ఆర్.కె.రఘు, మల్లెలరవి, నరసింహులు,టైలర్ రమణ వెంకటరమణ, వెంకటేష్,శ్రీనివాసులు పాల్గొన్నారు.

నేడు చెకుముకి 'టాలెంట్ టెస్ట్'

ప్రజాశక్తి-గాలివీడు

మండలంలోని ప్రభుత్వ,ప్రయివేట్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం పాఠశాల స్థాయిలో టాలెంట్ టెస్ట్ నిర్వహిస్తున్నట్లు జెవివి మండల అధ్యక్షుడు కానాల శివారెడ్డి పేర్కొన్నారు. గురువారం ఆయన మాట్లాడుతూ మండల స్థాయిలో ఈనెల 30న 845 మంది విద్యార్థులు పాల్గొననున్నారని తెలిపారు. డిసెంబర్17న జిల్లాస్థాయి, జనవరి 27, 28వ తేదీల్లో రాష్ట్రస్థాయిలో విశాఖ పట్నంలో నిర్వహిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. ప్రతి ఏడాది జెవివి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న చెకిముకి టాలెంట్ సంబరాల్లో విద్యార్థులు అనేకమంది పాల్గొని మంచి బహుమతులు పొందుతున్నారని అన్నారు. ప్రథమ, ద్వితీయ శ్రేణిలో విజయం సాధించిన వారికి సర్టిఫికెట్ తో పాటు మెడల్ కూడా పంపిణీ చేయనున్నట్లు ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో జెవివి సభ్యులు సుబ్బరాయుడు, మహమ్మద్ గౌస్ నరేంద్ర భాస్కర్ పలువురు పాల్గొన్నారు.

బి.కొత్తకోట పోలీస్‌స్టేషన్

పోలీసుస్టేషన్‌కు త్వరలో అప్‌గ్రేడ్ సర్కిల్ హోదా

ప్రజాశక్తి-బి.కొత్తకోట

బి.కొత్తకోట పోలీస్ స్టేషనుకు త్వరలో అప్‌గ్రేడ్ సర్కిల్ హోదా లభించనున్నది.బి.కొత్తకోట పోలీస్ స్టేషనుతోపాటు కలికిరి ,రైల్వేకోడూరు, మన్నూరు, పోలీస్ స్టేషన్లో సర్కిల్‌గా ఏర్పడుతున్నట్లు సమాచారం. అలా సర్కిల్‌గా మారితే బి.కొత్తకోటకి ఇద్దరు ఎస్‌ఐలు, ఇద్దరు ఎఎస్‌ఐలతో పాటు సిఐ ఉంటారని చెబుతున్నారు. సర్కిల్ అయితే సిబ్బందితో పాటు అదనపు సిబ్బంది అందుబాటులోకి వస్తారు. ప్రజలకు ఎటువంటి ఇబ్బంది ఉండదని ఎల్లవేళలా రక్షకబటులు పర్యవేక్షణ ఉంటుందన్నారు. ఇప్పటికే హార్సిలీహిల్స్‌లో పోలీస్ స్టేషన్‌ను పునఃప్రారంభించిన విషయం విధితమే. ఈ సందర్భంగా ఎస్‌ఐ రామ్మోహన్ మాట్లాడుతూ బి.కొత్తకోట పోలీస్ స్టేషన్‌ను అప్‌గ్రేడ్ లభించడం ఆనందంగా ఉందని, త్వరలో ఉత్తర్వులు జారీ అవుతాయని తెలిపారు.

సిఎం జగన్‌ను సన్మానిస్తున్న కమిటీ చైర్మన్ విశ్వరెడ్డి

సిఎంను కలిసిన మార్కెట్ కమిటీ చైర్మన్

రామాపురం : రాయచోటిలో గురువారం జరిగిన శాసనమండలి డిప్యూటీ చైర్మన్ కుమారుడి వివాహానికి హాజరైన సిఎం జగన్మోహన్ రెడ్డి, జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి కాకాని గోవర్ధన్‌రెడిని లక్కిరెడ్డిపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ విశ్వరెడ్డి కలిసి సన్మానించారు. అనంతరం కరువు ప్రాంతర్ రైతులను ఆదుకోవాలని సిఎంను కోరినట్లు తెలిపారు.

సిఎం జగన్‌తో ఎంపిపి సుదర్శన్‌రెడ్డి

మండలాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేయాలి : ఎంపిపి

ప్రజాశక్తి-లక్కిరెడ్డిపల్లి

మండలాన్ని అన్ని విధాల అభివృద్ధి చేయాలని ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డిని ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డితో కలిసి కోరినట్లు ఎంపిపి సుదర్శన్‌రెడ్డి తెలిపారు. లక్కిరెడ్డి పల్లెలోని అన్ని గ్రామాలను కలుపుతూ బిటి రోడ్లు ఏర్పాటు చేయాలని సిఎం దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. శాసనమండలి డిప్యూటీ చైర్మన్ జఖియా ఖానం కుమారుడు వివాహానికి హాజరైన సిఎం జగన్‌ను హెలిప్యాడ్ వద్ద ఎమ్మెల్యేతో కలిసి స్వాగతం పలికినట్లు చెప్పారు.

IN THE COURT OF THE JUNIOR CIVIL JUDGE, THAMBALLAPALLI
I.A.No. 292/2020 in O.S.No. 151/2020

Lingala Noorjahan.
...Plaintiff

Vs

1) G.Manjula
2) M.Bhikari Sab.
...Defendants

To,
G.Manjula, W/o Jeevanandam, Door No.10-31, Eguvakuravanka, Ponnutipalem Post, Madanapalle Town and Mandal, Annamaiah District.

పై నెంబరు గల దావా రాజశ్రీ తంబళ్ళపల్లె జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో పర్మనెంట్ ఇంజక్షన్‌కు గాను దాఖలు చేసి యున్నది. కేసు విషయమై 17.11.2023తేదీన ఉదయం 10.30 గంటలకు పై కోర్టులో నేరుగా గాని వకీలు ద్వారా గాని హాజరు కావలెను. మీరు హాజరు కానిఎడల మీ పరోక్షమున తీర్మానించబడును.

// కోర్టు వారి ఉత్తర్వు మేరకు//
ఎస్.హసన్‌వలి, బి.ఎ., యల్.యల్.బి.,
వాది వకీలు,
తంబళ్ళపల్లె.

బాల్య వివాహాలు చట్టరీత్యా నేరం

పుల్లంపేట : పోస్టర్‌ను విడుదల చేస్తున్న ఐసిడిఎస్ సిబ్బంది

ప్రజాశక్తి-పుల్లంపేట

మండల కేంద్రంలోని ఎస్‌బివిడి సభ హైస్కూల్‌లో తొమ్మిది, పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు, అంగన్వాడీ సిబ్బంది ఆధ్వర్యంలో బాల్యవివాహాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లాఅధ్యక్షురాలు శ్రీలక్ష్మి మాట్లాడుతూ బాల్యవివాహాలను ప్రోత్సహించే వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని, బాల్య వివాహాలు అరికట్టడంలో ప్రతి ఒక్కరు భాగస్వామ్యం కావాలని తెలిపారు. బాల్య వివాహాల వల్ల కలిగే అనర్థాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. దేశానికి స్వాతంత్రం వచ్చి 75 ఏళ్లు పూర్తయినప్పటికీ ఇంకా బాలవివాహాలు జరగడం చాలా బాధాకరమని బాల్యవివాహాల వల్ల అమ్మాయి, అబ్బాయి జీవితాలు నాశనం అవుతున్నాయని, సచివాలయాల పరిధిలోని మహిళా పోలీసులు, పంచాయతీ సెక్రటరీలు, ఏఎన్‌ఎంలు, ఐసిడిఎస్ సిబ్బంది బాల్య వివాహాల వల్ల జరిగే అనర్థాల గురించి తల్లిదండ్రులకు పూర్తి అవగాహన కల్పించాలని తెలిపారు. బాలికను వివాహం చేసుకొని తనతో సంసారం చేసిన భర్తకు ఫోక్స్ చట్టం కింద పది సంవత్సరాలు జైలు శిక్ష కూడా విధించడం జరుగుతుందని తెలిపారు. ఎక్కడైనా బాల్యవివాహాలు జరుగుతున్నట్లు ఎవరి దృష్టికి వచ్చిన హెల్ప్ లైన్ నెంబర్ ల ద్వారా వెంటనే సమాచారాన్ని సంబంధిత అధికారులకు తెలియజేయాలని తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు మురళీమోహన్‌రెడ్డి, ఐసిడిఎస్ సూపర్వైజర్ మణెమ్మ, ఎం.జయలక్ష్మి, వై.నిర్మలాదేవి, అంగన్వాడీ కార్యకర్త లత పాల్గొన్నారు. **పీలేరు:** ఆడబిడ్డలు పుస్తకం పట్టాల్సిన వయస్సులో పుస్తె కట్టించి బలి చేయ వద్దని పీలేరు తహశీల్దారు ధనుంజయలు, ఎంపిడిఒ డాక్టర్ మురళీమోహన్‌రెడ్డి తెలిపారు. గురువారం పీలేరు పంచాయతీ కార్యాలయంలో ఎఎస్‌ఒ రామ్మోహన్ అధ్యక్షతన జరిగిన బాల్య వివాహాల నిర్మూలనా సదస్సుకు వారు హాజరై బాల్యవివాహాల నిరోధక చట్టం గురించి వివరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2006 బాల్యవివాహాల నిరోధక చట్టం గురించి, బాల్య వివాహాలు చేస్తే జరిగే అనర్థాలు, సమస్యల గురించి అంగన్వాడీ, ఆశ కార్యకర్తలకు వివరించారు. 18 ఏళ్లు నిండని బాలికలు, 21 సంవత్సరాల్లోపు వయస్సు బాలురులకు వివాహం చేయడం అసాంఘిక చర్యని, చట్టరీత్యా నేరమని కూడా తెలిపారు. అలా వివాహం జరిపి తల్లిదండ్రులు, పెద్దలు, వివాహం చేసిన పురోహితుడు, వివాహ కార్యక్రమంలో పాల్గొన్న బంధువులు కూడా శిక్షార్హులన్నారు. అలాంటివారికి రూ.2 లక్షలు జరిమానా, రెండు సంవత్సరాల జైలు శిక్ష పడుతుందన్నారు. బాల్య వివాహాలు జరుగుతున్న సమాచారాన్ని 1098,181,112,100 టోల్ ఫ్రీ నెంబర్లకు ఫోన్ చేసి తెలపాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా పరిషత్ కో-ఆప్షన్ సభ్యులు ఎస్‌ఎండి షఫీ, తలుపుల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ చంద్రశేఖర్‌నాయక్, పీలేరు ఎంఇఒ పద్మావతి, ఎఒ రమాదేవి, ఇరిగేషన్ ఎఇ యతిరాజులు, ఎపిఎం లక్ష్మణ్ రెడ్డి, ఐసిడిఎస్ ప్రాజెక్ట్ సిడిపిఒ రాజమ్మ, సూపర్వైజర్లు స్వరూప, లావణ్య, పంచాయితీ ఇఒ రెడ్డి ప్రసాద్‌రెడ్డి, అంగన్వాడి, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలకు 16 మంది ఎంపిక

ప్రజాశక్తి-రైల్వేకోడూరు

రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు అండర్-14 బాలుర విభాగంలో 16 మంది విద్యార్థులు ఎంపికయ్యారని ఎస్‌జిఎఫ్‌ఐ జిల్లా కార్యదర్శి డి.అరుణకుమారి తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎస్‌జిఎఫ్‌ఐ ఆధ్వర్యంలో రైల్వే కోడూరు పట్టణంలోని హెచ్ ఎంఎం ఉన్నత పాఠశాలలో కరస్పాండెంట్ దేవసుందరం, ప్రధానోపాధ్యాయులు వెంకట రమణ సహకారంతో ఈ పోటీలు నిర్వహించామని చెప్పారు. జిల్లాలోని పది నియోజకవర్గాల నుంచి పది టీమ్‌లు అండర్-14 బాలురు ఈ ఎంపికకు హాజరయ్యారని తెలిపారు. ముక్కావారిపల్లె ఎపి రెసిడెన్షియల్ స్కూల్‌కు చెందిన జి.రాఘవేంద్ర, బి.హర్షవర్ధన్, వై.కిరణ్‌సాయి, కోడూరు హెచ్ ఎంఎం ఉన్నత పాఠశాలకు చెందిన టి.మద్దిలేటిస్వామి, జి.అవినాష్, ఆర్ శ్యాంకు మర్, టంగుటూరుకు చెందిన ఎం.హనీఫ్, సంజీవపురం సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్‌కు చెందిన ప్రవీణ్ కుమార్, లక్ష్మయ్యగారిపల్లెకు చెందిన ఎం.హేమంత్, ఈరామాపురంకు చెందిన ఎన్ ఓబుల్ రెడ్డి, కోడూరు కాకతీయ స్కూల్ కు చెందిన ఎస్ షాహిద్, గాలివీడు కు చెందిన డి.సందీప్, కలసపాడు కు చెందిన వినోద్, చిట్వేలికి చెందిన వెంకటరమణ, సంజీవపురం రెసిడెన్షియల్ స్కూలుకు చెందిన జి రెడ్డయ్య, కోడూరు ఆదర్శ విద్యానికేతన్ కు చెందిన నవీన్‌యాదవ్‌లు రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక

రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికైన విద్యార్థులలో ఉపాధ్యాయులు

చేయాలని అన్నారు. వీరు ఈ నెల 18,19,20వ తేదీలలో రైల్వేకోడూరు నియోజకవర్గం లోని చిట్వేలిలో రాష్ట్రస్థాయి పోటీలలో అండర్-14 విభాగంలో వీరు పాల్గొంటారని తెలిపారు. కార్యక్రమంలో ఎస్‌జిఎఫ్‌ఐ కో-ఆర్డినేటర్ డేవిడ్‌ప్రసాద్, పిఇటి మాస్టర్లు శివశంకర్ రాజు, రాధ పాల్గొన్నారు. జిల్లాలోని పది నియోజకవర్గాల నుంచి వచ్చిన క్రీడాకారులు వ్యాయామ ఉపాధ్యాయులు, విద్యార్థులకు, వైస్ ఎంపిపి రామిరెడ్డి, ధ్వజరెడ్డి సహకారంతో రమణారెడ్డి భోజన వసతి ఏర్పాటు చేశారు.

రాష్ట్రాభివృద్ధి సిఎం జగన్‌కే సాధ్యం :'చింతల'

ప్రజాశక్తి-కలకడ

రాష్ట్రాభివృద్ధి ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డికే సాధ్యమని ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి పేర్కొన్నారు. గురువారం మండలంలోని నడిమిచర్ల పంచాయతీ నడిమిచర్ల కొత్తపల్లి, నడిమిచర్ల వడ్డేపల్లి, అగ్రహారం తదితర గ్రామాలలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఇంటింటికి వెళ్లి ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి పనులను గురించి వివరించినట్లు తెలిపారు. ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలన్నీనెరవేర్చిన ఘనత సిఎం జగన్‌కే దక్కుతుందన్నారు. గతంలో ఏవైనా ధ్రువీకరణ పత్రాలు కావాలంటే కార్యాలయాలు చుట్టూ కాళ్లరిగాలా తిరిగేవారని ప్రస్తుతం అలా కాకుండా సచివాలయాల్లోనే వారికి కావలసిన ధృవీకరణ పత్రాలు పొందుతుండడం గుర్తించాలన్నారు. రాష్ట్ర ప్రజలకు ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు అందుతున్నాయా లేదని ఆరా చేసినట్టు తెలిపారు. సంక్షేమ పాలన అందిస్తున్న సిఎం జగన్‌ను మరోమారు ప్రజలు ఆశ్వీరదించాలన్నారు. కార్యక్రమంలో ఎంపిపి శ్రీదేవి రవికుమార్, సర్పంచులు లింగమ్మ, రాజగోపాల్ రెడ్డి, ఎంపిటిసి కృష్ణారెడ్డి, నాయకులు నరసింహారెడ్డి , నాగమోహన్ రెడ్డి ,కుమార్‌రెడ్డి మధుసూదన్‌రెడ్డి, తహశీల్దార్ ప్రదీప్, ఎంపిడిఒ పరమేశ్వర్‌రెడ్డి, ఎస్‌ఐ తిప్పేస్వామి, ఎఎస్‌ఐ బాలకృష్ణ, ఎంఇఒ మునీంద్రనాయక్, ఎపిఒ చెన్నకేశవులు, ఎపిఎం రమేష్, పంచాయతీ కార్యదర్శి సుబ్రమణ్యం, విఆర్‌ఒ ఆంజనేయులు నాయక్, సచివాలయ సిబ్బంది, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజల సమస్యలు తెలుసుకుంటున్న ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి

ప్రజాశక్తి-పెనగలూరు : అభివృద్ధి, సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని స్కిల్ డెవలప్మెంట్ చైర్మన్ అజయ్‌రెడ్డి అన్నారు. మండల పరిధిలోని ముద్రపల్లె గ్రామ పరిధిలో గ్రామ సచివాలయం, వైఎస్‌ఆర్ విలేజ్ క్లినిక్, రైతు భరోసా కేంద్రాలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా అజయ్‌రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి సచివాలయ వ్యవస్థను తీసుకువచ్చి పరిపాలనలో విప్లవాత్మకమైన మార్పులు తీసుకొచ్చారని అన్నారు. వాలంటీర్ల ద్వారా సంక్షేమ ఫలాలు నేరుగా ప్రజలకు అందేలా వ్యవస్థను ఏర్పాటు చేసి ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా తీర్చిదిద్దిన ఘనత ఆయనదేనని తెలిపారు. రైతును రారాజును చేసే దిశగా రైతు భరోసా కేంద్రాలను ఏర్పాటు చేసి రైతు పక్షపాతిగా ఖ్యాతి గడిచిందని అన్నారు. ప్రజలు రైతు భరోసా కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో వైస్ ఎంపిపి విజయరెడ్డి, మండల కన్వీనర్ చక్రపాణి, జడ్‌పిటిసి సుబ్బరాయుడు, ఎంపిడిఒ వరప్రసాద్, అగ్రికల్చర్ ఎఒ పవన్‌కుమార్ సర్పంచ్ యలమంచి శివయ్యానాయుడు పాల్గొన్నారు.

అజయ్‌రెడ్డిని గజమాలతో సత్కరిస్తున్న నాయకులు, కార్యకర్తలు

14 నుంచి గ్రంథాలయ వారోత్సవాలు

ప్రజాశక్తి - వేంపల్లె

జాతీయ గ్రంథాలయ వారోత్సవాలను పాఠకులు, విద్యార్థులు విజయవంతం చేయాలని గ్రంథాలయ అధికారి వనజాకుమారి కోరారు. ఆ మేరకు గురువారం ఆమె విలేకరులతో మాట్లాడుతూ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలను ఈనెల 14నుండి 20 వరకు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులకు వ్యాసరచన, వక్తృత్వం చిత్రలేఖనం, మ్యూజికల్ చేర్స్, లెమన్ స్పూన్, చందరంగం, సెమినార్లు, పుస్తక ప్రదర్శన, గ్రంథాలయ ఉద్యమ నాయకుల గురించి పోటీలు ఏర్పాటు చేస్తామన్నారు. ఆయా కార్యక్రమాల్లో విద్యార్థులు పాల్గొనాలని ఆమె కోరారు.

దువ్వూరు : 56వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు ఈనెల 14 నుంచి 20వ తేదీ వరకు జరుగుతాయని గ్రంథాలయ అధికారి శ్రీనివాసరావు తెలిపారు. ఈ సందర్భంగా గ్రంథాలయంలో పుస్తక ప్రదర్శన, గ్రంథాలయ ఉద్యమ నాయకుల స్మరణ, సెమినార్లు వంటి పలు కార్యక్రమాలు ఉంటాయన్నరు. విద్యార్థులకు పలు పోటీలు నిర్వహిస్తామన్నారు.

వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలి

ప్రజాశక్తి - చాపాడు

పిహెచ్‌సి సేవలను గర్భిణులు సద్వినియోగం చేసుకోవాలని మండల వైద్యాధికారి రాజేష్‌కుమార్ సూచించారు. స్థానిక పిహెచ్‌సిలో గురువారం గర్భిణులకు పిఎంవైఎస్‌కె పథకంలో భాగంగా 67 మందికి వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం పిహెచ్‌సిలో అన్నిరకాల వసతులు ఏర్పాటు చేసిం దన్నారు. ఆసుపత్రి ప్రసవాలను పెంచేందుకు ఎఎన్‌ఎంలు, ఆశాలు కృషి చేయాలన్నారు. పౌష్టికాహారం తప్పనిసరిగా తీసుకుంటూ రక్తహీనత లేకుండా చూసుకోవాలని ఆయన సూచించారు. క్రమం తప్పకుండా అంగన్వాడీల ద్వారా పౌష్టికాహారం పొందాలన్నారు. వైద్యులతో పరీక్షలు చేయించుకోవాలన్నారు. గర్భిణులకు విశ్వనాథపురం గ్రామానికి చెందిన ఇరగంరెడ్డి కార్తిక్‌రెడ్డి అన్నదానం చేశారు. కార్యక్రమంలో వైద్యులు శ్రీవాణి, గైనకాలజిస్ట్ జ్యోతి, సిహెచ్‌ఒ మహాదేవ యాదవ్, ఎఎన్‌ఎం జాస్లిన్, ఆశా కార్యకర్తలు, గర్భిణులు పాల్గొన్నారు.

యథావిధిగా రైళ్లు ఆపాలి

ప్రజాశక్తి - కొండాపురం

బ్రిటిష్ కాలం నుంచి కొండాపురం రైల్వేస్టేషన్‌లో ప్రయాణికుల సౌకర్యార్థం అన్ని రకాల రైళ్లు ఆపేవారని, దాన్ని కొనసాగించాలని టిడిపి క్లస్టర్ ఇన్‌ఛార్జి గోరుశెట్టి బాబు కోరారు. ఆయన ఆధ్వర్యంలో గురువారం దక్షిణమధ్య రైల్వే డివిజనల్ మేనేజర్ సత్య శ్రీనివాస్‌కు వినతిపత్రమిచ్చారు. ఈ సం దర్భంగా ఆయన మాట్లాడుతూ కరోనాకాలం నుండి రైళ్లు ఆపడం నిలిపేశారని, ప్రయాణికులు తీవ్ర అసౌకర్యానికి, ఇబ్బందులకు గురవుతున్నారని తెలిపారు. దీనిపై పలుమార్లు రైల్వే అధికారులకు ఫిర్యాదు చేశారన్నారు. ప్రజల ఫిర్యాదుల మేరకు ఆరు నెలల నుండి రెండు రైళ్లు మాత్రమే ఆపుతున్నారని తెలిపారు. పూర్తిస్థాయిలో నిలపాలన్నారు. ఇందుకు ఆయన స్పందిస్తూ రైల్వే అధికారులు విచారణ జరిపి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు బాబు తెలిపారు.

ఎన్నికల్లో టిడిపి విజయం ఖాయం

ప్రజాశక్తి - వేంపల్లె

2024 సార్వత్రిక ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ విజయం సాధించి చంద్రబాబు ముఖ్యమంత్రి కావడం ఖాయమని టిడిపి మండల పరిశీలకుడు రఘు నాథ్‌రెడ్డి అన్నారు. టిడిపి అధిష్టానం ఇచ్చిన పిలుపు మేరకు గురువారం మండల కన్వీనర్ రామమునిరెడ్డి ఆధ్వర్యంలో కత్తులూరు, మిట్టపల్లె గ్రామాల్లో బాబు ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి భవిష్యత్తుకు గ్యారెంటీ కరపత్రాలు, గత ప్రభుత్వంలో చేసిన అభివృద్ధి పనుల కరపత్రాలను పంపిణీ చేశారు. జగన్ ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలకు వివరించారు. వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో టిడిపి విజయఢంకా మోగడం ఖాయమన్నారు. కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్ రామమునిరెడ్డి, ఫైనాన్స్ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ మహమ్మద్ షబ్బీర్, డక్కా రమేష్, వీరభద్ర, మహమ్మద్ ఇనాయతుల్లా, రామగంగిరెడ్డి, కత్తులూరు మల్లికార్జున, కృష్ణారెడ్డి, బాలస్వామిరెడ్డి, రామిరెడ్డిపల్లి జగన్నాథరెడ్డి, నిమ్మకాయల దర్బార్, చంటి, మడకా శ్రీనివాసులు, మేదర రవి, ఆది, గంగ, విష్ణు, నందిపల్లి శ్రీరామ్‌రెడ్డి, గోటూరు నాగభూషణం పాల్గొన్నారు

బోరుకు మరమ్మతులు చేయిస్తున్న రహిమాన్‌ఖాన్

తాగునీటి బోరుకు మరమ్మతులు

ప్రజాశక్తి-సుండుపల్లి

మండల కేంద్రం సుండుపల్లెలో పోలీస్ స్టేషన్ సమీపంలోని శివాలయం దగ్గర ఉన్న తాగునీటి బోరు చెడిపోయి స్థానిక ప్రజలు ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. విషయం తెలుసుకున్న జెఎసి కన్వీనర్ రహిమాన్‌ఖాన్ తన సొంత నిధులతో బోరుకు మరమ్మతులు చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణంలో చాలా ప్రాంతాలకు నీరు సరఫరా అయ్యే బోరు చెడిపోయి వారంరోజులుగా ప్రజలు ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని అన్నారు. పంచాయతీ సిబ్బంది కూడా పట్టించుకోక పోవడంతో ప్రజల దాహార్తిని తీర్చేందుకు తన సొంత నిధులతో బోరుకు మరమ్మతులు చేయించినట్లు పేర్కొన్నారు. ఈ విషయాన్ని ఎంపిడిఒ దృష్టికి తీసుకెళ్లానని, ప్రజలకు ఇబ్బం దులు లేకుండా చూడాలని కోరినట్లు ఆయన తెలిపారు.

టపాసుల దుకాణాలకు అనుమతి తప్పనిసరి

ప్రజాశక్తి-నిమ్మనపల్లి

ఎస్‌ఐ రామకృష్ణ

దీపావళి పండుగ సందర్భంగా టపాసుల విక్రయాలకు అనుమ తులు తప్పనిసరిగా ఉండాలని ఎస్‌ఐ రామకృష్ణ తెలిపారు. గురువారం ఎస్‌ఐ రామకృష్ణ స్థానిక విలేకరులతో మాట్లాడుతూ దీపావళి పండుగ సందర్భంగా టపాసుల విక్రయాలకు, దుకాణాల నిర్వహణకు యజమానులు అన్ని అనుమతులు తప్పనిసరిగా కలిగి ఉండాలని అన్నారు. దుకాణ యజమానులు అధికారులు సూచించిన ప్రదేశంలో మాత్రమే దుకాణాలను ఏర్పాటు చేసి విక్రయించాలన్నారు. దుకాణాల వద్ద అగ్ని ప్రమాదాల నివారణకు అధికారులు సూచించిన మేరకు నీటిని, ఇసుకను అందుబాటులో ఉంచుకోవాలన్నారు. దుకాణాలకు మధ్య తగిన దూరం పాటించాలన్నారు. అక్రమ నిల్వ చేసిన, అధిక ధరలకు విక్రయించినా సంబంధించిన యజమానిపై కేసులు నమోదు చేసి, చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మండల ప్రజలకు, ప్రభుత్వ శాఖల అధికారులకు స్థానిక పోలీసుల తరపున ముందస్తుగా దీపావళి శుభాకాంక్షలు తెలిపారు. పిల్లలు టపాసులు కాల్చే సమయంలో జాగ్రత్తగా ఉండాలని, ప్రజలు సంతోషంగా దీపావళి పండుగను జరుపుకోవాలని తెలిపారు.

14 నుంచి 'వైనీడ్ జగన్'

ప్రజాశక్తి-తంబళ్లపల్లి

మండలంలో ఈ నెల 14 నుంచి 23 వరకు వై ఎపి నీడ్ జగన్ కార్యమ్రాన్ని అన్న కార్యక్రమం 14 నుంచి 23వ వరకు జరుగుతుందని ఎంపిడిఒ సురేంద్రనాథ్ గురువారం విలేకరులకు తెలిపారు. 14వ తేదీన బాల్‌రెడ్డిగారిపల్లి, 15న ఎద్దులవారిపల్లి, 16న గోపిదిన్నె, 17న గుండ్లపల్లె, 20 న కన్నె మడుగు, 21న కోసువారిపల్లె, 22న కోటకొండ, 23న కొట్టాల గ్రామ సచివాలయాల పరిధిలో జరుగుతుందన్నారు. స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు, గృహ సారథులు, సచివాలయ ఉద్యోగులు, గ్రామ వాలంటీర్లు, ఇంటింటికి వెళ్లి గతంలో జగన్మోహన్ రెడ్డి ప్రకటించిన ఎన్నికల మేనిఫెస్టో తో నవరత్నాలతో 99 శాతం అమలుపరిచిన తిరు ప్రజలకు ఇంటింటా వివరిస్తారన్నారు.

స్పీడ్ బ్రేకర్ల ఏర్పాటు స్థలాన్ని పరిశీలిస్తున్న ఎంపిపి మేడా విజయభాస్కర్‌రెడ్డి

స్పీడ్ బ్రేకర్ల కోసం స్థల పరిశీలన

ప్రజాశక్తి-నందలూరు

నందలూరు బస్టాండ్‌లో జాతీయ రహదారికి నాలుగు వైపులా స్పీడ్ బ్రేకర్ల కోసం ఎంపిపి మేడా విజయభాస్కర్ రెడ్డి స్థానిక వైసిపి నాయకులతో కలిసి స్థల పరిశీలన చేశారు. ఈ సందర్భంగా గురువారం ఎంపిపి మాట్లాడుతూ అతివేగం కారణంగా బస్టాండ్ నాలుగు రోడ్ల కూడలిలో ఈ మధ్య జరిగిన ప్రమాదాలను దృష్టిలో ఉంచుకొని ఎమ్మెల్యే మేడా మల్లికార్జునరెడ్డి దృష్టికి స్థానికులు సమస్యను తీసుకెళ్లారు. వెంటనే ఎమ్మెల్యే స్పందించి ఆర్‌అండ్ బి అధికారులకు సూచించడంతో స్థల పరిశీలన గావించినట్లు ఎంపిపి తెలిపారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు అన్నం నాగేంద్ర, మహిళా అధ్యక్షురాలు పల్లె మాధవి, మండల కో-ఆప్షన్ సభ్యుడు కలీం, వైసీపీ నాయకులు పెనుబాల నాగసుబ్బయ్య, సోమిశెట్టి ప్రభాకర్, ఓర్సు శ్రీనివాసులు,కాకి చంద్ర, మున్వర్ భాష, హాల్ మస్తాన్, రాణి, కాంట్రాక్టర్ సుబ్బారెడ్డి పాల్గొన్నారు.

బస్సు యాత్రను విజయవంతం చేయండి

ప్రజాశక్తి-ములకలచెరువు

పార్టీ కన్వీనర్ మాధవరెడ్డి

ములకలచెరువులో వైసిపి చేపట్టిన సామాజిక సాధికారిక బస్సుయాత్ర, బహిరంగసభ నిర్వహించడం జరుగుతుందని మండల పార్టీ కన్వీనర్ మాధవరెడ్డి తెలిపారు. ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సామాజిక సాధికారిక బస్సు యాత్ర పిటిఎం మండలం నుంచి ప్రారంభించి ములకలచెరువులో సభ నిర్వహించడం జరుతుందన్నారు. నియోజకవర్గంలోని సర్పంచులు, ఎంపిటిసిలు, ఎంఎపిలు, జడ్‌పిటిసిలు, మండలాలు, గ్రామాలకు సంబంధించిన కార్యనిర్వహక సభ్యులు, కార్యకర్తలు, మండల అధ్యక్షులు, ప్రత్యేక ఆహ్వానితులు, మార్కెట్ యార్డ్ సభ్యులు, జెసిఎస్ కన్వీనర్లు, సచివాలయ కన్వీనర్లు, గృహ సారథులు, కో-ఆప్షన్ సభ్యులు, ఆర్‌బికె సభ్యులు, సోషల్ మీడియా ప్రతినిధులు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

అనాథాశ్రమంలో పండ్లు పంపిణీ

ప్రజాశక్తి - ముద్దనూరు

టిఎక్స్ హాస్పిటల్ చైర్మన్ డాక్టర్ కీర్తికర్‌రెడ్డి జన్మదినం సందర్భంగా మండలంలోని కోడిగాండ్లపల్లె సమీపంలో ఉన్న ఏసు కరుణాలయం అనాథాశ్రమంలో గురు వారం వైసిపి మండల కన్వీనర్ శ్రీధర్‌రెడ్డి ఆధ్వ ర్యంలో కేక్ కట్ చేశారు. అనంతరం పండ్లు, బ్రెడ్లు, పాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో వైసిపి నాయకులు మదన్ మోహన్‌రెడ్డి, కో-ఆప్షన్ సభ్యులు ఖదీర్ బాషా, నిర్వాహకులు ఇమ్మానియేల్ పాల్గొన్నారు.

ప్రతి ఇంటికెళ్లి అభివృద్ధిని వివరించాలి

ప్రజాశక్తి - చాపాడు

ప్రతి ఇంటికెళ్లి వైసిపి ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధిని వివరించాలని ఎంపిపి టి.లక్ష్మయ్య కోరారు. మండల పరిధి లోని బద్రిపల్లె గ్రామంలో గురువారం మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమాన్ని సచివాలయంలో నిర్వహించారు. ముఖ్య అతిథులుగా ఎంపిపి లక్ష్మయ్య, మండల కన్వీనర్ రాజశేఖర్‌రెడ్డి, గృహసారధుల మండల కన్వీనర్ రామ్మోహన్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జగన్ ఎన్నికల మానిఫెస్టోలో ఇచ్చిన హామీలను 99శాతం అమలుచేశారన్నారు. బద్రిపల్లె సచివాలయ పరిధిలో అభివృద్ధి, సంక్షేమానికి రూ.22కోట్లు వినియోగించారని తెలిపారు. సచివాలయాల కన్వీనర్లు, గృహసారధులు, వాలంటీర్లు సమన్వయంతో జగనే ఎందుకు కావాలి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపిడిఒ శ్రీధర్ నాయుడు, ఈఓపీఆర్డీ రాధాకిష్ణవేణి, సచివాలయ సిబ్బంది, సచివాలయ కన్వీనర్లు ఓబుళరెడ్డి, ప్రకాష్, వైసిపి నాయకులు రామసుబ్బారెడ్డి, ఓబుళరెడ్డి, విశ్వనాథపురం సర్పంచ్ నారాయణరెడ్డి, డీలర్ చంద్ర, పుల్లయ్య, నాయకులు, కార్యకర్తలు, వాలంటీర్లు పాల్గొన్నారు.